నమస్తే తెలంగాణ
యాదాద్రి భువనగిరి
I | హైదరాబాద్, సోమవారం 20 మే 2024 | YADADRI BHUVANAGIRI

బీఆర్ఎస్ శ్రేణులు వారం రోజులు సీరియస్‌గా తీసుకోండి

ఒక్కొక్కరు పదిమందిని చైతన్యం చేయండి

ఈ సారి కూడా విజయం బీఆర్ఎస్ పార్టీదే..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

భువనగిరి, ఆలేరులో బీఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశాలు

పెద్దఎత్తున హాజరైన పట్టభద్రులు, బీఆర్ఎస్ శ్రేణులు

ఉన్నత విద్యావంతుడు రాకేశ్ రెడ్డిని ఆశీర్వదించండి

ఎమ్మెల్సీగా గెలిపించి.. కేసీఆర్‌కు బలం చేకూర్చండి | అన్ని పట్టభద్రుల ఎన్నికల్లో గులాబీదే గెలుపు

ఆలేరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పక్కన ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి, వేదికపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్

యాదాద్రి భువనగిరి, (నమస్తే తెలంగాణ)/యాదగిరిగుట్ట/భువనగిరి కలెక్టరేట్, మే 19 : 'ఉన్నత విద్యావంతుడు, మేధావి, రైతు బిడ్డ, బిట్స్ ఫిలానీలో గోల్డ్ మెడలిస్ట్, నిజాయితీగా ప్రశ్నించే వ్యక్తి ఏనుగుల రాకేశ్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించి ఆశీర్వదించండి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. భువనగిరి, ఆలేరు పట్టణాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆదివారం నిర్వహించిన రెండు నియోజకవర్గాల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టభద్రులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని సార్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తున్నదని, ఈ సారి కూడా విజయం మనదేనన్నారు. రాకేశ్ రెడ్డి స్వయంకృషితో ఎదిగారని, ఉన్నత విద్యావంతుడు అని చెప్పారు. అమెరికాలో మంచి ఉద్యోగం వదులుకొని సొంత గడ్డకు సేవ చేయాలనే దృక్పథంతో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఓ వైపు బిట్స్ ఫిలానీలో చదువుకున్న గోల్డ్ మెడలిస్ట్ ఉండగా, మరోవైపు బ్లాక్‌మెయిలర్, సొల్లు కబుర్లు చెప్పే మోసగాడు ఉన్నాడని, పట్టభద్రులు ఆలోచించి ఓట్లేయాలని కోరారు.

రైతులను ముంచిన కాంగ్రెస్

తెలంగాణలోనే అత్యధికంగా వడ్లు పండించిన జిల్లాగా ఉమ్మడి నల్లగొండ నిలిచిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. కరెంట్ లేదు.. రైతుబంధు రాదు.. రైతు బీమా పత్తాకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుకు రైతుబీమా, రైతు కూలీలు, ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం ఊసేలేదన్నారు. నాట్లేసే సమయంలో రైతుబంధు డబ్బులు ఇవ్వని సీఎం రేవంత్‌రెడ్డికి ఓట్లేసే సమయంలోనే రైతులు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని తెలిపారు. పండించిన పంట కల్లాల్లోనే ఉందని, దానిని అమ్ముకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట కొండపైకి 300 ఆటోలకు అనుమతి ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి... రాష్ట్రంలో 6 లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్డుమీదికి తెచ్చి వారి బతుకులను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఆటో నడువక, కుటుంబాలు గడువక ఎంతో మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 73 శాతం వేతనాలను పెంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలిచామన్నారు. పదేండ్లలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. 2 లక్షల ఉద్యోగాలిచ్చిన మొనగాడు ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా చూపించమని కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రశ్నిస్తే వారి వద్ద జవాబు లేదని చెప్పారు. ఇక్కడి పట్టభద్రుల్లో 99 శాతం మంది రైతు బిడ్డలేనని, అధికారంలోకి వచ్చిన మొదటి రోజే రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తానని మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శిక్షించాలా వద్దా ఆలోచించాలని కోరారు. వాస్తవాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, పరీక్షలు పెట్టలేదని, ఇంటర్వ్యూలు నిర్వహించలేదని, కానీ 30వేల ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి విష ప్రచారానికి దిగారని తెలిపారు. మంది బిడ్డను తన బిడ్డ అని చెప్పుకునే దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టాలని చెప్పిన నాయకుడికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ వెయ్యేండ్లు చరిత్రలో నిలిచిపోయే విధంగా యాదగిరిగుట్ట దేవస్థానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఇంత చేసినా ప్రచారం చేసుకోవడంలో మనం విఫలమయ్యామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి కేబినెట్‌లోనే మెగా డీఎస్సీ వేస్తామని చెప్పిన గొప్పలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, జాబ్ గ్యారెంటీ, తొలి సంవత్సరంలో రెండు లక్షలు ఉద్యోగాలు పత్తాలేవన్నారు. ఫ్రీగా టెట్ పెడుతామని చెప్పారని, కానీ గతంలో కంటే అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని కడిగిపారేసే నాయకుడు ఉండాలే గానీ, ఆయన పక్కన కూర్చుని సన్నాయి నొక్కులు నొక్కేవాళ్లకు ఓటు వేయవద్దని సూచించారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి మోసం చేసిన బీజేపీకి ఓటేస్తే లాభం లేదన్నారు. రాకేశ్ రెడ్డి అన్ని ప్రాంతాలకు తిరిగే సమయం లేదని, వారం రోజులు కేడర్ సీరియస్ తీసుకొని కష్టపడాలని, ఒక్కొక్కరు పది మందికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని చట్టసభలకు పంపించి. కేసీఆర్‌కు బలం చేకూర్చాలని కోరారు. అందరూ తొలి ప్రాధాన్యత ఓటు రాకేశ్‌రెడ్డికి వేసి గెలిపించాలన్నారు. పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, సమన్వయకర్త యుగేంధర్‌రావు, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఎంపీపీ బాలమణి, జడ్పీటీసీలు పల్లా వెంకట్‌రెడ్డి, అనూరాధ, పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడి రామిరెడ్డి, మల్లేశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకర్, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బొట్ల యాదయ్య, ఖలీల్, బీసు చందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, గంగుల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, పట్టభద్రులు పాల్గొన్నారు. భువనగిరి సమావేశంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు తుంగబాలు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీలు సుబ్బూరు బీరు మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకట కిషన్‌రావు, గాదె నరేందర్‌రెడ్డి, అతికం లక్ష్మీనారాయణగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, నాయకులు చిక్క ప్రభాకర్‌గౌడ్, సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, వివిధ మండలాల ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, పెద్ద సంఖ్యలో పట్టభద్రులు పాల్గొన్నారు.



భువనగిరిలో జరిగిన పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, పట్టభద్రులు

భువనగిరిలో మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి, వేదికపై మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

ఆలేరులో జరిగిన సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, పట్టభద్రులు

ప్రశ్నించే నాయకుడికి పట్టం కట్టాలి

యూట్యూబ్ చానళ్లు పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్న నాయకుడికి ధీటైన జవాబిచ్చే సమయం వచ్చింది, ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నించే ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు పట్టం కట్టాలి. ఉద్యమ కారుడు, విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి. సీఎం రేవంత్‌రెడ్డి లాగు తడిపించే నాయకుడు, ప్రధాని మోదీ మోసాలను పశ్నించే వాడు ప్రస్తుతం కావాలి. 2 లక్షల ఉద్యోగాలిస్తాని నమ్మించి మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి పట్టభద్రులు కర్రు కాల్చి వాత పెట్టాలి. పదేండ్లలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే.

- గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ మంత్రి

వచ్చే జీతంతో విద్యార్థి, ఉద్యోగ సహాయనిధి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే వచ్చే జీతంతో విద్యార్థి, ఉద్యోగ సహాయ నిధిని ఏర్పాటు చేసి నిరుద్యోగులకు అండగా ఉంటాను. కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు అండగా నిలుస్తాను. కష్టపడి చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదిగాను. దొంగ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి.. ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదు. నిరుద్యోగ భృతి లేదు.. ఫీజు రాయితీ ఊసేలేదు, ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీని ప్రకటించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది. విద్యావంతులు, మేధావులు ఆలోచించి .. శాసన మండలి సభకు మేధావులనే పంపాలి.. మోసగాళ్లను పంపొద్దు. ప్రశ్నించే వాడిని ఎన్నుకుంటారో.. ప్రభుత్వానికి తొత్తులుగా మారిన వాడిని ఎన్నుకుంటారో పట్టభద్రులు ఆలోచన చేయాలి. రైతు బిడ్డనైన నాకు రైతుల కష్టాలు తెలుసు. అన్నివర్గాల ప్రజల సమస్యలపై అవగాహన ఉంది. వారి కోసం పెద్దల సభలో పోరాడుతా.

- ఏనుగుల రాకేశ్‌రెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి

పట్టభద్రులు ఏకం కావాలి

రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు పట్టభద్రులంతా ఏకం కావాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం బస్సుల్లో ఉచిత ప్రయాణం అంటూ.. ఫించన్ల పెంపును మరిచింది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేసిన ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు. సీఎం మోసాలను పట్టభద్రులు గమనిస్తున్నారు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఎదురుగా 1 నంబర్ వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.

- గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ప్రభుత్వ మాజీ విప్

తీన్మార్ మల్లన్న బ్లాక్‌మెయిలర్

బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు చిత్తుగా ఓడించడం ఖాయం. ప్రశ్నించే గొంతుక అయిన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి. ఉన్నత విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డి గెలిస్తే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం ద్వారా అందరికి మేలు కలుగుతుంది. అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్‌కు మేధావివర్గం తగిన రీతిలో బుద్ధి చెప్పాలి. గత పదేండ్ల పాటు మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశంలో మరెక్కడా జరుగలేదు, తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది.

- ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. పట్టభద్రులందరూ ఆలోచించి ఓటు వేయాలి. బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న వారికి బుద్ధి చెప్పాల్సిన సమయమిదే. ప్ర భుత్వాన్ని ప్రశ్నించే రాకేశ్‌రెడ్డి గెలిస్తే పెద్దల సభలో ప్రజల వాణి వినిపిస్తారు.

- పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

రాకేశ్‌రెడ్డి సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి

ఈ ప్రాంత సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగిన వ్యక్తి ఏనుగుల రాకేశ్‌రెడ్డి. పట్టభద్రుల సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపించే సమర్థవంతమైన నాయకుడు. మేధావులు ఆలోచించి ఓటు వేయాలి. సమస్యల సాధనకోసం పోరాడే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి.

- బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే,

ఉన్నత విద్యావంతుడిని గెలిపించాలి

ఉన్నత విద్యావంతుడైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో నాలుగు పర్యాయాలు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకున్న చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. విదేశాల్లో మంచి పేరు తెచ్చుకొని సొంత ప్రాంతానికి, ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశ్యంతో వచ్చిన ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.

- చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

భువనగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. అందుకే మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలి. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి పట్టభద్రుడిని కలిసి గత బీఆర్ఎస్ ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి రాకేశ్‌రెడ్డిని గెలిపించి, పెద్దలసభకు పంపించాలి.

- క్యామ మల్లేశ్, ఆర్ఎస్ నేత

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

హామీల అమలులో అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆపార్టీకి బుద్ధి చెప్పాలి. పట్టభద్రులందరూ సౌమ్యుడైన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి. ఈప్రాంత సమస్యలపై అవగాహన కలిగి ఉండి, సేవ చేయాలనే తలంపుతో వచ్చిన రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు, మేధావులు అండగా ఉండాలి.

- బడుగుల లింగయ్యయాదవ్, రాజ్యసభ మాజీ సభ్యుడు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జిల నియామకం

నల్లగొండ ప్రతినిధి, మే 19 (నమస్తే తెలంగాణ) : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఇప్పటికే జిల్లాల వారీగా విస్తృతంగా ప్రచారం ముమ్మరం చేసింది. ఆదివారం భువనగిరి, ఆలేరు నియోజకవర్గ సమావేశాలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు స్థానిక ఎమ్మెల్యేలకు తోడుగా మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ లీడర్లను ఇన్‌చార్జిలుగా నియమిస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు.

దేవరకొండ : మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, కార్మిక విభాగం నేత రాంబాబు యాదవ్

మిర్యాలగూడ : మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్‌సాగర్

మునుగోడు : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీహెచ్ రాకేశ్‌కుమార్

నాగార్జున సాగర్ : మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, విజయుడు

నకిరేకల్ : మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, గువ్వల బాలరాజు

నల్లగొండ : మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

హుజూర్‌నగర్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్

కోదాడ : మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, అంజయ్య యాదవ్

సూర్యాపేట : మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్

తుంగతుర్తి : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, గోలి శ్రీనివాస్‌రెడ్డి

ఆలేరు : మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

భువనగిరి : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత ఎండీ ఇబ్రహీం

టీఎస్‌ను టీజీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

- కలెక్టర్ హనుమంతు కె. జెండగే

భువనగిరి కలెక్టరేట్, మే 19 : తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇది తక్షణమే అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. వెబ్ సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌లలో, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్ట్‌మెంట్ల కార్యదర్శులు, హెచ్ఓడీలు పర్యవేక్షించాలని సూచించారు. అన్ని కార్యాలయాల్లో టీఎస్‌కు బదులు టీజీగా మార్చి ఈ నెల 26లోగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

కొండమల్లేపల్లి మండలం గన్యానాయక్ తండాలో ఎండిపోయిన పల్లె ప్రకృతి వనం

ప్రగతి మొక్కల పట్టింపేది?

- పల్లె ప్రకృతి వనాల్లో ఎండుతున్న మొక్కలు
- మా బాధ్యత తీరిందంటున్న డీఆర్డీఏ.. డబ్బుల్లేవంటున్న గ్రామ పంచాయతీలు
- జిల్లాలో తొమ్మిది విడుతల్లో 7.80 కోట్ల మొక్కలు నాటిన గత సర్కార్
- ట్రాక్టర్లు నడపడానికే డబ్బుల్లేక అప్పులు తెస్తున్నామంటున్న పంచాయతీ కార్యదర్శులు
- గ్రామాల్లో పట్టించుకోని మొక్కల సంరక్షణ

నల్లగొండ, మే 19 : జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో విరివిగా మొక్కలు నాటింది. సంరక్షణ లేకపోవడంతో అవి నేడు ఎండుదశలో ఉన్నాయి. ప్రధానంగా పల్లె ప్రకృతి వనాలతోపాటు బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కల్లో సింహభాగం ఎండుతున్నాయి. రెండేండ్లపాటు వాటిని సంరక్షించిన గ్రామీణాభివృద్ధి శాఖ యంత్రాంగం మా పీరియడ్ అయిపోయిందంటుండగా.. మా దగ్గర డబ్బుల్లేవని పంచాయతీ యంత్రాంగం చేతులెత్తేసింది. దాంతో పల్లె, బృహత్ ప్రకృతి వనాలు ఎండిపోతున్నాయి. ఫలితంగా అటవీ శాతాన్ని పెంచేందుకు గత ప్రభుత్వం ఖర్చు పెట్టిన కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరులా ఎండకు కరిగిపోతున్నాయి. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ పరిధిలో నాటిన మొక్కలను పరిరక్షించేందుకు ట్రాక్టర్లకు డీజిల్ లేక అప్పులు చేయాల్సి వస్తున్నదని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏటా 70 లక్షలకు పైగా మొక్కల నాటింపు

నల్లగొండ జిల్లాలో ఐదు శాతం మాత్రమే అటవీ శాతం ఉండటంతో కేసీఆర్ ప్రభుత్వం ఏటా 70 లక్షలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చింది. 2014 ఆగస్టులో అప్పటి సీఎం కేసీఆర్ చిట్యాల మండలంలో మొక్క నాటి హరిత హారం కార్యక్రమాన్ని ప్రారంభించగా.. నాటి నుంచి జిల్లాలో 7.80 కోట్ల మొక్కలు నాటుకున్నాయి. ప్రతి ఏడాది మొక్కల నాటింపు ఓ యుద్ధంలా జరిగింది. కానీ.. నేడు వాటి సంరక్షణపై సమీక్ష లేకపోవడంతో ఐదు నెలల నుంచి కనీస పర్యవేక్షణ, నీళ్లు పోసే నాథుడే లేకుండా పోయాడనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా ఈ వేసవిలో నీటికి కటకట ఏర్పడడంతో మొక్కలను వదిలేశారనే విమర్శలు ఉన్నాయి.

ఖజానా ఖాళీతో కార్యదర్శుల ఇబ్బందులు

గ్రామ పంచాయతీ కార్యదర్శులపై నిత్యం పని భారం పడుతుండటంతోపాటు ఖజానాలో నిధులు లేక ఇబ్బంది పడుతున్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల సంరక్షణ బాధ్యత డీఆర్డీఏది కాగా, ఈ ఏడాదితో పూర్తి కావడంతో వారు నిధులు ఇవ్వబోమని తేల్చారు. దీనికితోడు గ్రామాల్లో చెత్త ఏరివేతతోపాటు మొక్కల సంరక్షణకు ట్రాక్టర్లలో డీజిల్ లేక అప్పులు తెచ్చి పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాచర్‌లకు వంద మొక్కలకు నెలకు రూ.1800 మస్టర్ కింద వేతనం అందుతుండగా.. గరిష్ఠంగా 400 మొక్కల వరకు ఇస్తున్నారు. ట్రాక్టర్లకు మాత్రం టీఏలు, బిల్లులు చేయకపోవడంతో నిధులు వచ్చే పరిస్థితి లేక కార్యదర్శులే చేతి నుంచి చెల్లించాల్సి వస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ నిబంధనల ప్రకారం జిల్లాలో పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కల సంరక్షణ రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని డీఆర్డీఏ నాగిరెడ్డి తెలిపారు. ఆయా వనాల్లో మొక్కలు నాటి రెండేండ్లు పూర్తి అయినందున వాటి సంరక్షణ బాధ్యత ఇక గ్రామ పంచాయతీలదేనని చెప్పారు. అయితే.. మొక్కల సంరక్షణపై డీపీఓ మురళిని వివరణ కోరగా ఆయన అందుబాటులోకి రాలేదు.

ఎండి పోయిన పల్లె ప్రకృతి వనాలు

కొండమల్లేపల్లి, మే 15 : గత కేసీఆర్ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు మూడు నెలలుగా నిరాదరణకు గురవుతున్నాయి. కనీసం మొక్కలకు నీళ్లు పోసే వారు దిక్కులేకుండా పోవడంతో వనంలోని మొక్కలన్నీ ఎండిపోయాయి. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండంలోని గన